18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 19 జనవరి 2025 పేజీలు : 10

### రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి

# అందరూ సహకరించాలి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



నిర్వాసితులతో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 18)ః రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరూ సహకరించాలని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి చేశారు.వికారాబాద్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్వాసితులతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితులతో మాట్లాడుతూ... బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి నష్టం జరగకుండా పరిహారాన్ని అందించి న్యాయం చేకూరుస్తానన్నారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరగాలని, లక్షలాది మంది ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. మిగతా 3లో

### ఈనెల 26న మున్సిపల్

# పాలకవర్గం గడువు పూర్తి

- 27 నుండి ప్రత్యేక అధికారి పాలన
- మరోసారి పోటీకి సిద్ధమవుతున్న నేతలు
- 5 ఏళ్ల పాలనలో కొందరి కౌన్సిలర్ల పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత




వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 18)ః ఈ నెల 26 నాటికి వికారాబాద్ మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియనుంది. ప్రభుత్వం తొందరలోనే మున్సిపల్ ఎన్నికల నిర్వహనకు కూడా కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఈ నెల 27 నుండి మున్సి పల్ ఎన్నికల నిర్వహించేంత వరకు మున్సిపల్‌లో ప్రత్యేక అధికారి పాలన కొనసా గుతుంది. గడిచిన 5 ఏళ్లల్లో వికారాబాద్ మున్సిపల్‌లో వివిధ రాజకీయ సంఘునలు చోటు చేసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వికారాబాద్ పేరు మారు మ్రోగింది. మోత్తానికి మరో 8 రోజుల్లో పాల కవర్గం విజయ వంతంగా 5 సంవ త్సరాలు పూర్తి చేసుకోనుంది. మిగతా 3లో


## నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 18) : రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్దే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 4, 5, 6, 7 వ వార్డులలో రూ.7.60 కోట్లతో కమ్యూనిటీ హాల్స్, మోడ్రన్ టాయిలెట్లు, సీసీ రోడ్డు, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నామని వివరించారు. మిగతా 2లో

## పసి చేతులకు.... పని సంకెళ్లు...!

- ఆగమవుతున్న బాల్యం
- అక్షరాలు నేర్వని పసివాళ్లు
- తల్లిదండ్రులతో పాటే పనుల్లోకి
- ఆర్థిక ఇబ్బందులే అసలు కారణం
- చట్టాలు ఉన్నా అమలు చేసే అధికారులు కరువు
- బిల్డర్ల బంది కానాలో బాలలు
- ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు
- ఐదుగురు పిల్లల్ని రక్షించిన మేడ్చల్ స్పెషల్ టీం


3 లో

పలక, బలపం పట్టాల్సిన చిట్టి చేతులు బిల్డర్ల బందిఖానాలో బలవుతున్నాయి. నిర్మాణాలలో చేపట్టాల్సిన పనులలో అన్ని పనులు చేస్తూ చిన్నారుల ప్రాణాలు బందీలవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించుకో లేకపోవడం మనందరికీ సిగ్గుచేటే. ప్రభుత్వం పలు చట్టాలు తీసుకువచ్చి మార్పు తీసుకువస్తోంది. బాల కార్మిక వ్యవస్థ పూర్తిగా రూపు మాసిపోలేదన్న దానికి నిదర్శనంగా నిలుస్తోంది. అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుని పసి వయస్సులో చదువుకు దూరమై పనులు చేస్తున్న బాలలను గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### అక్రమాలకు ఆజ్యంపోసి తెలంగాణను

# నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్‌ది

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 18): పదేండ్ల పాలనలో అక్రమాలకు ఆజ్యం పోసి బంగారు తెలంగాణను సైతం అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. బిఆర్ఎస్ ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి నియంత పాలనగావించింది పక్కనబెట్టి నేడు కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శిస్తున్నట్లు రోజుకో కొత్త నాటకానికి ఆ పార్టీ నేతలు శ్రీకారం చుడుతూ ప్రజలను మభ్యపెడుతున్నట్లు వీర్లపల్లి విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో విద్యను, క్రీడలను నిర్వీర్యం చేసి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ ప్రజా పాలనలో నేరుగా ప్రభుత్వ అధికారులు ప్రజల ఇళ్ల వద్దకు రావడం గర్వపడాలని ఆయన హితవుపలికారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆహార భద్రతా కార్డు, రైతు భరోసా, ఇందిర ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు లాంటి సంక్షేమ పథకాల సర్వేలో భాగంగా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, మజీద్ మామిడిపల్లిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఆయన మాట్లాడారు. అనంతరం మొదల్లగూడలో జరిగిన కార్యక్రమంలో వీర్లపల్లి మాట్లాడుతూ కేసిఆర్ కూతురు ఢిల్లీ లిక్కర్ స్కామ్స్ కేసులో, ఈ కార్ ఫార్ములా రేసులో కుమారుడైన మాజీ మంత్రి రేపో మాపో జైలుకెళ్లనున్నారని జోష్యం చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా 6 గ్యారంటీ పథకాల అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రేషన్ కార్డుల సర్వేల్లో వెళ్లిన ప్రతి ఇంట్లో మహిళలు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయదుందుభి మోగించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, జిల్లెల్ల రామ్ రెడ్డి, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఆగీర్ రవికుమార్, పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, జాలూరి రాజు, సీతారాం, ప్రభు, ఎం ప్రభాకర్ , సత్యానారాయణ,మంకాల శ్రీశైలం, జినుగుంట్ల నవీన్ గౌడ్, చీకూర్తి సుదర్శన్, బుగ్గ శ్రవణ్, అన్వర్,ఆవుల శివ, బి జంగయ్య గౌడ్, సి,కృష్ణ గౌడ్, గడ్డం జంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దయచేసి కళాశాలకు రండి!

★ ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 18) : కాలేజీలో ఉండాల్సిన అధ్యాపకులు విద్యార్థుల ఇళ్లకు తిరుగుతున్నారు.. పాఠాలు చెప్పాల్సిన వారు.. కాలేజీకి రమ్మని విద్యార్థులను వేడుకుంటున్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థుల హాజరు శాతం అంతంతమాత్రంగా ఉంటుంది. మంచాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కూడా విద్యార్థులు తరగతులకు రావడం లేదు. దీంతో అధ్యాపకులు శనివారం మంచాల గ్రామంతో పాటు, చెన్నారెడ్డి గూడ, బండలేమూర్, పిసి తండా, గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాలేజీకి రావాలని కోరుతున్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. మంచాల కాలేజీలో మొత్తం 208 మంది విద్యార్థులు ఉండగా ఏ రోజు కూడా 50 శాతం హాజరు కావడం లేదు. సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత శుక్ర, శనివారాలలో 15 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. ఇంటింటికి తిరిగిన వారిలో ప్రిన్సిపాల్ తిరుపతయ్యతో పాటు, అధ్యాపకులు మాన్య, గీత, రోడ, పూర్ణిమ, నాగిరెడ్డి, నాగేశ్వర్, నరేష్, అనిల్ పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేస్తే తగిన గుర్తింపు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) ః కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు వస్తుందని డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి అన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తంగడపల్లి గ్రామానికి చెందిన పాండుయాదవ్‌ను శనివారం టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షులు పడాల ప్రభాకర్, జనార్దన్, ప్రవీణ్, బాలయ్య, వెంకటేశ్, విష్ణు తదితరులతో కలిసి సన్మానించారు.

## మన్యంకొండ వెంకటేశ్వరుని దర్శనం సకల పాపాలకు విముక్తి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 18):మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దర్శనంతో సకల పాపాలు తొలుగుతాయని జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా, మన్యంకొండ ప్రాంతంలో స్వయంభుగా వేలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన డైరెక్టర్ గా నియమితులైన జె సురేందర్, ఆలయ ఈవో శ్రీనివాస్, పూజారి మధుసూదన్ లను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పం కృష్ణ, సురేష్, గోపాల్, వెంకటేష్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్స్ తాగుతున్నారా జరా జాగ్రత్త

▶▶ అవి కాలం చెల్లినవి కావచ్చు ▶▶ గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పహడీ షరీఫ్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 18):మనం ఏదైనా వస్తువు కొంటే దాన్ని పది సార్లు చెక్ చేసుకుని తీసుకుంటాం. అలాగే కూల్ డ్రింక్స్ తాగే సమయంలో వాటి గడువు ఉందో లేదో చూసి తాగాలి, లేకపోతే మన ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉన్నట్టే లెక్క. ఇలా గడువు ముగిసిన కూల్డ్రింక్స్ విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం పహాడీ షరీఫ్ పోలీసులు అరెస్టు చేశారు. పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. ఒడిశా రాష్ట్రానికి చెందిన పరేష్ సీత్ (46) గత మూడు సంవత్సరాలుగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ తుల్జా భవాని వైన్స్ సమీపంలో కిరాణా షాప్ నిర్వహిస్తూ, అందులో కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ ను చట్ట విరుద్ధంగా విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు, పహాడీ షరీఫ్ పోలీసులు కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న దుకాణం పై దాడి చేసి, చట్ట విరుద్ధంగా గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, కూల్ డ్రింక్స్ బాటిల్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు. 1)గడువు ముగిసిన థమ్స్అప్ 250ఎంఎల్ సీసాలు 1052) గడువు ముగిసిన స్ప్రైట్ 250 ఎంఎల్ సీసాలు 40 3) గడువు ముగిసిన తంసప్ 500 ఎంఎల్ సీసాలు 20 4) గడువు ముగిసిన కిడ్నీ సోడా 750 ఎంఎల్ సీసాలు 305) గడువు ముగిసిన కింగ్ ఫిషర్ సోడా 600ఎంఎల్ సీసాలు 18 6) గడువు ముగిసిన బిస్లరీ సోడా 750 ఎంఎల్ సీసాలు 06 7) గడువు ముగిసిన సాల్ట్ సోడా 200ఎంఎల్ సీసాలు 15 8) గడువు ముగిసిన కింగ్ ఫిషర్ సోడా 300ఎంఎల్ సీసాలు 09 9) గడువు ముగిసిన మాజా 600 ఎంఎల్ సీసాలు 02స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి, నిందితుడిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజల ప్రాణాలకు హానికరమైన గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ లేదా ఆహార పదార్థాలు, అనుమతులు లేకుండా, నియమ నిబంధనలు పాటించకుండా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపారు.

# బీజేఎంసీలో పకడ్బందీగా నూతన రేషన్ కార్డుల సర్వే

– పాల్గొన్న కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతన రేషన్ కార్డుల సర్వేను ప్రజల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 8 వ డివిజన్ బండ్లగూడ ఓల్డ్ విలేజ్, 9 వ డివిజన్ కిస్మత్ పూర్ ఓల్డ్ విలేజ్, 10 వ డివిజన్ తండాలలో నిర్వహించిన రేషన్ కార్డుల సర్వే కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న తీరును కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలో సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి శ్రమిస్తున్నారని వివరించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించాలన్నారు. ఈ సర్వే విజయవంతంగా పూర్తయితే రేషన్ కార్డులకు ఎంపిక చేయడానికి సులువు కానుందని తెలిపారజీ. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మజీద్ మామిడిపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 18): నందిగామ మండలం మజీద్ మామిడిపల్లిలో చేకూర్తి సుదర్శన్, వాలీబాల్ అసోసియేషన్, మజీద్ మామిడిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్న మెంట్‌ను శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేండ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను, క్రీడా మైదానాలను నిర్వీర్యం చేసి, గ్రామీణ క్రీడాకారులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ, గ్రామీణ క్రీడాకారుల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు జినుగుంట్ల నవీన్ గౌడ్, శ్రీనివాస్, సతీష్, సురేష్, గడ్డం జంగయ్య క్రీడాకారులు,తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా




**మొదటిపేజీ తరువాయి...** ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా శ్రమిస్తున్నట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు,డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ మేరకు కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్, నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ చైర్మెన్ కోట వేణుగౌడ్, గుడి మల్కాపూర్ మార్కెట్ చైర్మెన్ తలారి మల్లేష్, కౌన్సిలర్లు అరికె దుర్గేష్ యాదవ్, గంగిడి శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, కే.లక్ష్మి ప్రవళిక కిరణ్, గున్నాల అమరేందర్‌రెడ్డి, జీ.వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, డీఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్‌సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని టీడీపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో మొట్టమొదట వృద్ధాప్య పింఛను రూ.38లక్షలతో ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికి సజీంగా ఉన్నాయంటే ఆయన గొప్పతనమే కారణమన్నారు. పార్టీ నాయకులు సుభాన్‌గౌడ్, రాఘువులు, దమోదన్‌రావు, శ్రీహరియాదవ్, గౌతమ్ ధర్మయ్య, కృష్ణయాదవ్, ఆశోక్‌గౌడ్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 18): మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహయనిధి చెక్కును మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు బొక్క దీక్షిత్‌రెడ్డిలు లబ్దిదారుని అందించారు. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన బండారు మల్లయ్య అనారోగ్యంలో బాధపడుతూ మెరుగైన చికిత్స చేసుకుని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే సబితారెడ్డి సహకారంతో రూ.9 వేల రూపాయలు మంజూరైన చెక్కును శనివారం లబ్దిదారునికి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్దిదారులకు ఎక్కువ డబ్బులు మంజూరు అయ్యి ఆసరగా నిలిచేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని అన్నారు. అర్జీ పెట్టుకున్న లబ్దిదారులకు ఎక్కువ మొత్తం మంజూరు అయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు కోరారు.

# పసి చేతులకు.... పని సంకెళ్లు....!

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 18) :** బాలకార్మికులు అనే పదం రోజువారి, నిరంతర శ్రామికులుగా పనిచేసే బాలలను సూచిస్తోంది. నిర్దిష్ట వయస్సు లోపల ఉన్న బాలలను పనిలోకి తీసుకోవడానికి యజమానులకు అనుమతి లేదు. కనీస వయస్సు అనేది దేశం, పనిని బట్టి మారుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ 1973లో చేసిన కనీస వయస్సు ఒప్పందాన్ని దేశాలు ఆమోదించి 14-16 ఏండ్ల మధ్య కనీస వయసు పరిమితిని విధించాయి. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. ఇటుకబట్టీల్లో చిన్నారుల బాల్యం బుగ్గిపాలవుతోంది. పలకా, బలపం చేతబట్టి అక్షరాలు దిద్దాల్సిన బాల్యం నిర్మాణాలలో ఇటుకలను మోసే పనిలో మగ్గిపోతోంది. విద్య ద్వారా ఉత్తమ భవిష్యత్తు అందుకోవాలని వారు ఆశించినా, ఆర్థికస్థితిగతులలో కూరుకుపోయి బడికి దూరమైపోతున్నారు. బతుకు భారాన్ని అతి పిన్న వయస్సులోనే మోయాల్సిన పరిస్థితి నెలకొంది. వారికి భవిష్యత్ అంటే ఏ పూటకాపూట కడుపు నింపుకోవటమే. పాఠశాలకు వెళ్లాల్సిన బాల, బాలికలు బట్టీల్లో బాల కార్మికులుగా అవతరిస్తున్నారు. అక్షరాలు దిద్దాల్సిన చిట్టిచేతులు తట్టా, పార పట్టి ఇటుకలతో పాటు ఇసుక, మట్టిని మోయాల్సిన దుస్థితి దాపురించింది. మట్టి పనుల్లో పండంటి బాల్యం నిత్యం చితికిపోతోంది. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక చట్టాలు చేసినప్పటికీ అవి సక్రమంగా అమలు కాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎంతో మంది చిన్నారులు తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాల్సిన తరుణంలో వారి బాల్యాన్ని బుగ్గిపాలు చేసుకుంటూ అక్రమ నిర్మాణాలలో బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల్లో ఏ మాత్రం కదలికలు లేకపోవడం గమనార్హం. మేడ్చల్ పురపాలక సంఘంతో పాటు మండలంలో రెండంకెల సంఖ్యలో అక్రమ నిర్మాణాలతో పాటు బౌలా అంతస్తుల నిర్మాణాలు ఉన్నాయి. నిర్మాణాల్లో పనులు చేయడానికి అంటే ఇటుకలు మోయడానికి, ఇసుక ఎత్తడానికి, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా స్థానిక గిరిజనులతో పాటు ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి వలస కూలీలు అధికంగా వచ్చి వీటిలో పనులు నిర్వహిస్తారు. వీరి పిల్లలు కూడా నిర్మాణాలలో పనులు చేసుకుంటూ బాల్యాన్ని బుగ్గి చేసుకుంటున్నారు. చిన్నారుల భవితవ్యం చితికిపోతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో యజమానులు సైతం ఆ చిన్నారులను బాలకార్మికులుగా మార్చి దర్జాగా పనులు చేయించుకుంటున్నారు. బాలకార్మికుల చట్టాలను కఠినంగా అమలు చేసి, చిన్నారులను బాలకార్మికుల నుంచి విముక్తి కలిగించాల్సిన అవసరం ఉంది. బహుళ అంతస్తులు నిర్మిస్తున్న బిల్డర్లకు, నిర్మాణాల యజమానులకు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, బాలబాలికల తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**కార్ఖానాల్లో కూలీలుగా....:**
మండలంలోని స్వీట్ షాపుల్లో, బేకరిల్లో, ఆటో మొబైల్ రిపేర్ దుకాణాలతో పాటు పలు మరమ్మతుల షాపుల్లో పనులు చేసున్నారు. వీటిలో పనిచేసేవారికి సంవత్సరానికి జీతం మాట్లాడుకుని పనుల్లో పెట్టుకుంటున్నారు. అలాగే మన మండలంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్రామీణ ప్రాంతల నుంచి, తండాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను ఇండ్లల్లో, హోటలల్లో తదితర చోట్ల వివిధ పనుల కోసం కుదురుస్తున్నారు. రైల్వేస్టేషన్లో, రహదారిలో చెత్త కాగితాలు సేకరించడం, పరిశ్రమల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నవారిలో 18 ఏండ్లలోపు ఉన్న చిన్నారులు అధికంగా ఉన్నారు. ఏండ్లుగా మారని పరిస్థితిని ఇప్పటికైనా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలకు నడుంబిగించింది. అందులో భాగంగా ఆపరేషన్ ముస్కాన్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్పెషల్ డ్రైవ్లను నిర్వహిస్తోంది. మండలంలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో గతంలో పలువురు బాల కార్మికులు విముక్తి పొందారు. అమలుకాని విద్యాహక్కు చట్టంతో గిరిజనులతో పాటు ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి ఇతర పనులలో పని చేసేందుకు వస్తున్న వారిలో తల్లిదండ్రులతో పాటు దాదాపు 10 నుంచి 17 ఏళ్ల వయస్సు ఉన్న వారే ఎక్కువగా ఉంటున్నారు. వీరిని సీజనల్ వారీగా ఏజెంట్ సహకారంతో ఆయా పనులలో యజమానులు పనుల్లో పెట్టుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా విద్యాహక్కు చట్టం అమలుకావడం లేదు. ఏళ్లు గడుస్తున్నాయి.. కోట్ల రూపాయల నిధులు కరుగుతున్నాయి.. విద్యాభివృద్ధి కి అంత చేస్తున్నాం.. ఇంత చేస్తున్నాం.. అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ పెద్దలు బడిబయట పిల్లలను బడి గడప తొక్కించలేకపోతున్నారు. బడిబయట పిల్లలు లేరని తప్పుడు లెక్కలుచూపడం... మండల విద్యాధికారి పూర్తిస్థాయి పర్యవేక్షణ కరువై ఒదని సాకు చెబుతుండటం పరిపాటిగా మారింది. ఐదేళ్ళ నుంచి 14 ఏళ్లలోపు ఉన్న బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం విద్యాహక్కు చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ వయసు బాల బాలికలు ఎక్కడ, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా.. వారికి ఉచితంగా దుస్తులు, భోజనం, పుస్తకాలు అందించాలి. వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలి. ఇందు కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించినా అవి అమలులో నిస్తేజంగా మారాయి.

**ముగ్గురు బిల్డర్లపై కేసు నమోదు :**
మేడ్చల్ పురపాలక సంఘ పరిధిలోని కేవీఎల్ఆర్ వెంచర్లలో నిర్మిస్తున్న నిర్మాణాల్లో పనిచేస్తున్న ఐదుగురు బాల కార్మికులను జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారి అరుణ్ ఆయన బృందం అదుపులోకి తీసుకొని తమ నిర్మాణాల్లో పని చేయించుకుంటున్న ముగ్గురు బిల్డర్లపై కేసు నమోదు చేసినట్లు అధికారి వెంకటగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ టియు అధికారి ఈశ్వర్లతో పాటు వెంకటగిరి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అందరూ సహకరించాలి

మొదటిపేజీ తరువాయి...


సమావేశంలో మాట్లాడుతున్న బ్రిడ్జి నిర్వాసితులు

నిర్వాసితులు చేస్తున్న త్యాగానికి వెల కట్టలేమని, మీ బాధను అర్థం చేసుకుని మీకు అన్ని విధాలుగా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అభిప్రాయం మేరకే క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థల సేకరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర , తాహశీల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 18): అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అందజేతపై సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అందేవిధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి ఆదివారం (నేడు) మధ్యాహ్నం లోపు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సాగు వినియోగంలో లేని భూములు, ఫామ్ హౌస్, రిసార్ట్ లలో నిర్మాణాలు చేపట్టిన భూములను కూడా గుర్తించి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, డిసిఎస్ఓ మోహన్ బాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ స్వరూప రాణి, హౌసింగ్ పిడి కృష్ణయ్య, ఆర్డీఓ వాసుచంద్రలు పాల్గొన్నారు.

# ఈనెల 26న మున్సిపల్ పాలకవర్గం గడవు పూర్తి

మొదటిపేజీ తరువాయి...

**గతంలో గెలిచింది ఇలా...**
గత 2019-20 మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్లో మొత్త 34 వార్డులకు గాను టీఆర్ఎస్-25, కాంగ్రెస్ పార్టీ -07, బీజేపి పార్టీ -01, ఎంఐఎం పార్టీ - 01 అభ్యర్థులు గెలుపొందారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో 25 మంది మెజార్టీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుండి గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి గెలిచిన అభ్యర్థులను చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్లుగా ఎన్నుకున్నారు. అప్పటి నుండి చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అధ్యక్షతనే పాలకవర్గం కొనసాగింది. ఈ పాలకవర్గం మరో 8 రోజుల్లో విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది.


**మరోసారి పోటీకి సిద్ధం..!**
చైర్మన్, వైస్ చైర్మన్తో పాటు కౌన్సిలర్ల ఐదేళ్ల పదవి కాలం పూర్తి కావడంతో రిజర్వేషన్ తమకు అనుకూలంగా వస్తే మరోసారి పోటీ చేసేందుకు పలువురు నేతలు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించనుంది. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనుండడంతో పోటీ చేసేందుకు నేతలు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే గత ప్రభుత్వం హాయంలో మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ కు సంబంధించి వారే చైర్మన్గా వైస్చైర్మన్గా ఎన్నిక అయ్యారు. ప్రస్తుతం వారు కాంగ్రెస్లో ఉన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండడంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో చాలా మంది ఆశావాహులు అధికార పార్టీ నుండి టికెట్ తీసుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కాగ పలువురు కాంగ్రెస్పార్టీ నుండి టికెట్లు ఫిక్స్ చేసుకొని ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు.

**కౌన్సిలర్లపై వ్యతిరేకత:**
వికారాబాద్ మున్సిపల్లో మెజార్టీ కౌన్సిలర్లపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మా వార్డుకు మా కౌన్సిలర్ ఎలాంటి అభివృద్ధి చేయలేదు.. అంటే మా కౌన్సిలర్కూడా ఏమి చేయలేదని ప్రజలు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. మున్సిపల్ వ్యాప్తంగా ముగ్గురు.. నలుగురు కౌన్సిలర్లు తప్పా మిగితా కౌన్సిలర్లపై ప్రజలు అసంతృప్తిగానే ఉన్నట్లు తెలుస్తుంది. ప్రజల నుండి వ్యతిరేకత ఉన్న కౌన్సిలర్లు మళ్లీ పోటీ చేస్తే ప్రజలు వారిని తిరస్కరించక తప్పదు. గడిచిన 5 ఏళ్లల్లో కొందరు కౌన్సిలర్లు ప్రభుత్వ భూములను కబ్జా చేయడం, అక్రమ నిర్మాణాలు, అక్రమ లే ఔట్లను ప్రోత్సహించడం, వార్డుకు కేటాయించిన అభివృద్ధి పనులలో నాణ్యత లేకపోవడం, వార్డులలోని సమస్యలను పట్టించుకోకపోవడమే వారిపై వ్యతిరేకతకు కారణం అని చెప్పక తప్పదు.

## గ్రామ కంఠ భూమిని కాపాడండి

### - అక్రమ నిర్మాణాలను తొలగించండి

**కీసర తహసిల్దార్కు వినతిపత్రం అందజేసిన శ్రీ బంగారు మైసమ్మ ఆలయ కమిటీ**




కీసర,మేజర్ న్యూస్ (జనవరి,18): కీసర గ్రామ సర్వే నంబర్ 362లో గ్రామ కంఠ భూమిపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, శ్రీ బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.సుమారు 15 వందల గజాల గ్రామ కంఠ భూమి కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, అనధికారిక నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ భూమి గ్రామ ప్రజల సామాజిక అవసరాలకు అత్యంత అవసరమైనది. గతంలో పంచాయితీ అధికారి మరియు కీసర మండల రెవెన్యూ అధికారి కార్యాలయానికి పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామ ప్రజలలో ఆగ్రహానికి కారణమైంది...ఈ సందర్భంగా శ్రీ బంగారు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తుడుం యాదగిరి మాట్లాడుతూ, "గ్రామ ప్రజల తరపున సంబంధిత భూమి మీద సర్వే నిర్వహించి, అక్రమ నిర్మాణాలను తొలగించి, భూమిని గ్రామ అవసరాలకు కేటాయించాలని" తహసీల్దార్ అశోక్ కుమార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్, కోశాధికారి చిరింగని బాల్ రాజ్ సహా పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టడం హర్షనీయం

కొడంగల్, జనవరి 18 (మేజర్ న్యూస్): ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షనీయమని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి కె.నాగప్ప శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## రైతు భరోసా భూ వివరాల సేకరణ :భూసర్వేలో తాసిల్దార్ భరత్


వివరాలు సేకరిస్తున్న అధికారులు

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 18): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా భూమి వివరాలు సేకరిస్తున్నట్లు తాసిల్దార్ భరత్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మన్నెగూడ టెక్స్టైల్ కంపెనీని ఏవో తులసిరామ్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాగుకు యోగ్యమైనవ, కానివా అని సర్వే చేపట్టినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలోనే భూ వివరాలు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ప్లాట్లు,మైనింగ్ ,నిర్మాణాలు, మిల్లులు, కంపెనీలు వంటి వాటిని గుర్తించి నమోదు చేస్తున్నట్లు తెలిపారు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు పంటలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# కనుమ పండుగను తలపించిన ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

▶▶ ఎమ్మెల్యే కసిరెడ్డి పుట్టినరోజున మాడ్గులలో రక్తదాన శిబిరం ▶▶ మండల వ్యాప్తంగా తరలివచ్చి రక్తదానం చేసిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ▶▶ పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్ కట్‌చేసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 18): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యూత్‌కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కసిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయగా శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు 65మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉదయం ఈ రక్తదాన శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించగా మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్, మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చేరుకున్న ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పార్టీ శ్రేణులు రక్తదానం చేశారు. అంతకుముందు పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానుల కోలాహలం మధ్య ఎమ్మెల్యే కసిరెడ్డి తన జన్మదిన కేక్‌ను కట్‌చేసి పంపిణీగావించారు. ఈ సందర్భంగా తన పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కసిరెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, ఇర్విన్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నేత గాదెమోని యాదయ్యగౌడ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కలకొండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ నాయకులు జఠావత్ లాలునాయక్, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, మసున విష్ణునేత, మార్కెట్‌కమిటి డైరెక్టర్ జెల్ల రమేష్‌గౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, నాగిల్ల సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్కాల్‌రెడ్డి, కెఎన్‌ఆర్ సేవాదళం అధ్యక్షులు మెకానిక్ బాబా, మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి అభిమానులు , లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ ( జనవరి 18) : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వ ర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్ పసుల లక్ష్మారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజక వర్గస్థాయిలో లైన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు ప్రశం సనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలకే లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఆదర్శంగా నిలు స్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు శిబిరాలు నిర్వహించి వారికి ఉచితంగా సేవలు అందించడం గొప్ప విషయం అని అన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యాక్సిడెంట్ అయినవారికి రక్తం కావలసిన అవసరం ఉన్నవారికి ఇప్పించడం ఆపదలో ఉన్నవారికి అందించడం గొప్ప సేవ అన్నారు. మానవసేవయే మాధవసేవా అని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి సేవలందించడం మహా గొప్ప విషయమని కొనియాడారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతీ యువకులను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 42 మంది రక్తదానం చేసినట్లు క్లబ్ పిఆర్‌ఓ ఎంఎ పాషా తెలిపారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు ఏర్పాటు చేసిన గజమాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వేసి కార్యకర్తల సమక్ష్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు పండ్లు పంచిపెట్టారు. అదేవిధంగా గట్టు ఇప్పలపల్లి,వెల్‌జాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి



జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో పోలీస్‌లకు, పత్రీకా మిత్రులకు ఫ్రెండ్లి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగ్రెస్ మండల అధ్యాక్షులు డోకూరి ప్రబాకర్‌రెడ్డి, మాజీ అద్యాక్షులు గుజ్జుల మహష్, మోహన్‌రడ్డి, భగవాన్‌రెడ్డి, యాట నర్సింహ్మా, ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసి డైరెక్టర్లు అంజయ్యగుప్త, వెంకట్‌రెడ్డి, అజీమ్, నాయకులు రవీందర్‌యాదవ్, యాదగిరి, గణేష్, ఆరీఫ్, పాండు, మల్లేష్, అజీజ్, నర్సింహ్మా, మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శంకర్, విష్ణువర్ధన్, వెంకట్‌రెడ్డి, చద్రకుమార్, శ్రీను, శేఖర్, రాజు, మహేష్, శేఖర్, తిరుపతి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ ఎం అంజయ్య, ఓంకారము, సభ్యులు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, రక్తదాత పి అంజిరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పండగ అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జహంగీర్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, ఎంపిటిసి రమేష్, శ్రీశైలం, రఘుపతి, శివకుమార్, మహేష్, రామస్వామి, క్లబ్ పిఆర్‌ఓ పాషా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్, మిన్నాల డేవిడ్, రేణు రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ హరికిషన్ రెడ్డి, శెట్టి రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, పాపిరెడ్డి, బొడ్డే కిషన్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏదుల శంకర్, శ్యామల కుమార్, నరేందర్ గౌడ్, ఏదుల మచ్చేందర్, సొప్పరి శీను, జక్కుల మల్లేష్, పరమేష్, జాంగిర్, రాహుల్, పవన్ వాల్మీకి, దేశముని రాములు, ఊరుకొండ రామచంద్రి, వెంకటయ్య, అంజన్ రెడ్డి, దాసు, దానియేలు, రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

## మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 18): ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎల్ఆర్ అన్నారు. కందుకూరు మండలంలోని నేదునూరు,సరస్వతీ గూడ,సాయిరెడ్డిగూడ,పులిమామిడి, బేగరికంచ గ్రామాలకు చెందిన 9 మందికి మంజూరైన సీఎం రిలీఫ్ చెక్కులను శనివారం మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, నాయకులతో కలిసిలబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు.ఆరోగ్యం పట్ల ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి,కంబాల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,ఆనేగౌని పాండు గౌడ్,సరికొండ జగన్,మహేందర్, పెరుమళ్ళ శేఖర్,యాదగిరి, నరేందర్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.

# చేవెళ్లకు చేరుకున్న ప్రజాచైతన్య యాత్ర



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 18) : ముదిరాజ్ కులాన్ని బీసీ-డీ నుంచి బీసీ-ఎ లోకి మార్చాలని చేపట్టిన ముదిరాజ్ ప్రజాచైతన్యయాత్ర శనివారం చేవెళ్లకు చేరుకుంది. ఈసందర్భంగా యాత్ర చేపట్టిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా చేవెళ్లలో పండుగ సాయన్న విగ్రహానికి చేవెళ్ల ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్ కార్పొరేషన్‌కు రూ. 2వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కులగణన ప్రకారం ముదిరాజ్ కులస్థులకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన సీఎం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఊరడి నర్సింలు, చేవెళ్ల ముదిరాజ్ యువజన అధ్యక్షులు తెలుగు శ్రీనివాస్, సంఘం సభ్యులు మాదారం గోపాల్, ఊరడి రాంప్రసాద్, కావలి శ్రీనివాస్, బట్టిగారి గణేష్, కృష్ణమోహన్, నరేష్, శివకుమార్, కావలి నవీన్‌కుమార్, భార్గవ్, రాజు, జనార్దన్ తదితరులు ఉన్నారు.

# ఎంఆర్ఆర్ యువసేన మండల అద్యక్షుడిగా శివ యాదవ్

## నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 18) : ఎంఆర్ఆర్ యువసేన మండల అద్యక్షుడిగా మండలంలోని అస్మత్‌పూర్ గ్రామానికి చెందిన మంథని శివ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శివ యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంఆర్ఆర్ యువసేన కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, సామాజిక కార్యక్రమాలలో కూడా ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణు వర్దన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ భాస్కర్ చారి, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, ఏర్పుల రాజు, పాతులోత్ శ్రీనివాస్ నాయక్, పెర్క మూర్తి, ఓరుగంటి లింగం గౌడ్, బద్దుల బాలయ్య, మార సురేష్, బద్దుల ఐలయ్య, యశమోని శేఖర్, బురుగు ఐలేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి, కసరమోని రాజేష్ యాదవ్, సొప్పరి దశరథ, కిషన్ నాయక్, రావుల నాగరాజు, పాండాల శ్రీనివాస్, పుట్ట తిరుమల్, నరేందర్ రెడ్డి, మాదం ప్రభాకర్, జనార్దన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంది

● తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కుక్కింద గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించిన గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్,మేజర్ న్యూస్ (జనవరి 18):రైతులు నిరాశ పడకుండా అన్ని విధాలుగా ఆదుకుంటామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శనివారం మండల పరిదిలోని కుక్కింద,నాగారం, దొర్నాల్, స్టేషన్ ధారూర్ ,వ్యవసాయ మార్కెట్, తరిగోపుల గ్రామాల్లో నూతనంగా వేసిన సి.సి. రోడ్లను సభాపతి ప్రారంభించారు. అదేవిధంగా ఆర్థిక సంఘం,డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య భవనంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 36 మంది లబ్ధిదారులకు 36,04,176 రూపాయల చెక్కులను అదేవిధంగా 20 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 9 లక్షల 50 వేల రూపాయల చెక్కులను స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉందన్నారు.ఇప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరిగిందని, కొందరు రైతులకు సాంకేతిక లోపం వల్ల, ఇతరత్ర కారణాలవల్ల రుణమాఫీ కానీ వారికి రుణమాఫీని వర్తింప చేస్తామని ఆయన తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసలో భాగంగా 12 వేల రూపాయలను రైతు ఖాతాలోకి జమ అవుతుందని ఆయన అన్నారు.భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. వి కా రా బా ద్ నియోజకవర్గానికి 12 వేల ఇండ్లు మంజూరయ్యాయనిఇండ్లు లేని,బండల ఇల్లు కలిగిన అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల నిమిత్తం గ్రామాల్లో సర్వే నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.కోట్ పల్లి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ నిధుల ద్వారా చెరువులో, కాలువల, చెక్ డ్యాంల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.గతంలో ధరణి వల్ల రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భూమాత ద్వారా అన్ని సమస్యల పరిష్కరించుకోవచ్చునని ఆయన తెలిపారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నట్లు సభాపతి తెలిపారు.అదేవిధంగా చెరువులను అభివృద్ధి చేసినట్లయితే పర్యాటక రంగంగా అభివృద్ధి చెంది యువతకు మంచి అవకాశాలు వస్తాయి అని తెలిపారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూడా కోట్లాది నిధులు కేటాయించినట్లు స్పీకర్ తెలిపారు.కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి మల్లేశం, మాజీ జడ్పిటిసి సభ్యుడు పట్లోళ్ల రాములు, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, ఎంపీడీవో నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం.

# ప్రజలు రోడ్డు భద్రతపైఅవగాహన పెంచుకోవాలి

జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః

రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జనవరి ఒకటవ తేదీ నుండి 31 జనవరి వరకు జరిగే మాసోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. వాటిలో భాగంగా జిల్లావ్యాప్తంగా వాహన చోదకులకు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో గత ఏడాది సగటున 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురి కాగా, అందులో 1.70 లక్షలమంది, రాష్ట్రంలో 6000 మంది ప్రమాదాల వలన చనిపోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిని అరికట్టాలంటే వాహన చోదకులు, ప్రయాణికులు, ప్రజలు అందరూ రోడ్డు భద్రత పైన అవగాహన పెంచుకోవడం వలన, ప్రతి ఒక్కరూ వాటిని పాటించడం వలన సదరు ప్రమాదాలని నివారించవచ్చని తెలిపారు. వాహన చోదకులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరుస్తూ, టూ వీలర్ పై ప్రయాణం చేయువారు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి వాహనం నడపవలెను. కార్లలో ప్రయాణించినప్పుడు సీట్ బెల్ట్ ను విధిగా పెట్టుకోవలెను. హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వల్ల కొన్ని వందల ప్రాణాలు కాపాడబడ్డాయి .కావున వాటిని నిర్లక్ష్యం చేయరాదు. మద్యం సేవించి వాహనం నడపరాదు. ఫోన్ మాట్లాడుతూ ఇతర ప్యాసింజర్లతో మాట్లాడుతూ మ్యూజిక్ వంటివి ఆపరేట్ చేస్తూ డ్రైవింగ్ చేయడం వలన దృష్టి మరలి ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అలాగే మితిమీరిన వేగంతో వాహనాలను నడప రాదని పరిమిత వేగం లోనే జాగ్రత్తగా డ్రైవింగ్ చేయవలెనని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ని పాటించడం వంటివి పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని సూచించారు. బస్సులలో ప్రయాణించు వారు ఫుట్ బోర్డు పై ప్రయాణం చేయరాదు. ఆటో లలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు. రైల్వే గేటు దాటునప్పుడు దగ్గర్లో రైలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే దాటవలెనని అన్నారు. జిల్లాలో గల వివిధ పాఠశాలల్లో కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, రోడ్డు నియమాలు, మరియు వాటి ఉల్లంఘన చర్యల పైన అవగాహన కల్పిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు, మరీ ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ,చేసిన యెడల వాహన యజమాని తో పాటు ,వారి తల్లిదండ్రులకి జరిమానా తో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నందున ఇట్టి ఉల్లంఘన చర్యలకు పాల్పడరాదని తెలిపారు. యువత మితిమీరిన వేగంతో,హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ,పబ్లిక్ ప్రదేశాలలో రోడ్ల పైన స్టంట్ లు చేయడం వంటివి చేసిన యెడల వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ జోసఫ్ హాల్ట్, వీరేంద్ర నాయక్, ఎఎంవిఐ కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

● జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం, తెలంగాణ వికారాబాద్ జిల్లా క్యాలెండరు ఆవిష్కరణ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని వారికి సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత అధ్యాపకులదే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు వెంకటేశ్వర్ రావు, సురేశ్వర స్వామి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం తెలంగాణ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి మంజుల, ఉపాధ్యక్షులు మల్లి నాధప్ప స్టేట్ కౌన్సెలర్ పండరి, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి బుచ్చయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ నోడల్ అధికారి శంకర్ ను సంఘ సభ్యులు సన్మానించారు.



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు అండ

● మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 18)ః ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల వైద్యం కోసం ఎంతో ఉపయోగకరమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్ పేట మండలం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అబ్బ గౌని శంకరమ్మకు రూ. 52,500 లు వైద్యం కోసం మంజూరు చేయబడిన చెక్కును శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు పేదలకు అండగా నిలిచి సీఎం సహాయనిధి పథకాన్ని మరింత మంది వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ వెంకట్ రెడ్డి, మజీద్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు అబ్బ గౌని శ్రీకాంత్ గౌడ్, అబ్బ గౌని వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం సాగు భూముల సర్వే




కొడంగల్, జనవరి 18 (మేజర్‌న్యూస్): రైతు భరోసా అమలు కోసం సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. సాగులో ఉన్న భూములకే రైతు భరోసా వర్తింపజేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. శనివారం కొడంగల్ మండలంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వ్యవసాయ శాఖ అధికారిణి బి.పూజ, ఏఈవో రాజు, సర్వేయర్ మహేశ్‌తో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సాగుకు యోగ్యమైన భూములను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నరేష్ యాదవ్ సేవా దృక్పథం అందరికీ ఆదర్శం

● ఏఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్

● కోల నరేష్ యాదవ్ వర్థంతి ● అనాథలకు అన్నదానం



షామిర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18)ః కోల నరేష్ యాదవ్ సేవా దృక్పథం అందరికీ ఆదర్శం అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు.శనివారం రోజుమేడ్చల్ నియోజకవర్గం కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్ కుమారుడు కొల్ల నరేష్ యాదవ్ ప్రథమ వర్థంతి సందర్భంగా, మూడుచింతలపల్లి మండల జగ్గన్ గూడ గ్రామంలోని అనాథ ఆశ్రమంలో 300 మంది అనాథులకు భోజనాలు అందించడం జరిగింది.ఈ కార్యమనికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ... నరేష్ యాదవ్ సేవా మనోభావాలకు ఈ కార్యక్రమం స్ఫూర్తి చిహ్నం అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు (చాప రాజు), మల్లేష్ గౌడ్, నవీన్, కుటుంబ సభ్యులు శంకరమ్మ, వాసవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం, నరేష్ యాదవ్ జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, సేవా స్ఫూర్తిని కొనియాడారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు. అన్నదానం తర్వాత, ఆశ్రమంలోని పిల్లలతో మాట్లాడి, వారి అవసరాలపై తగిన సహాయానికి ఆయన హామీ ఇచ్చారు.

# మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నిందితులను కఠినంగా శిక్షించాలి




## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 17): మహిళలపై అత్యాచారాలకు పాల్పడే వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఓయో హొటల్ లో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారాన్ని, మంగళ్ పల్లి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదువుతూ హాస్టల్ లో నివాసం ఉంటున్న విద్యార్థినిపై జరిగిన అత్యాచారాలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం తుర్కయంజాల్ లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి అత్యాచార సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్ని హొటల్స్ పైన సమగ్ర విచారణ జరపాలని, అనుమతులు లేని లాడ్జిలను మూసివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు విజయ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. శివకుమార్, సుందరమ్మ, నీలా, పద్మ, ప్రసాద్, భాస్కర్, పల్లపు శివ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులుకు రిమాండ్ విధించిన కోర్టు...

## చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులను ....



మొయినాబాద్ మేజర్ న్యూస్... పద్మావతి అసోసియేట్ గోడౌన్ షట్టర్ పైకి లేపి సేఫ్టీ లాకర్ బీరువాను పగలగొట్టి ఆరు లక్షల నగదు చోరీ చేసిన దొంగలను పట్టుకొని రిమాండ్ చేసిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మండల కేంద్రంలోని భరద్వాజ కాలనీలో శ్రీ పద్మావతి అసోసియేట్ గోడౌన్లో సూపర్వైజర్ గా పని చేస్తున్న మండడి వినీత్ రెడ్డి ఈనెల 15 తేదీ సాయంత్రం గోడౌన్ షెటర్ కు తాళం వేసి ఇంటికి వెళ్ళిపోయాడు మరుసటి రోజు 16వ తేదీ ఉదయం గోడౌన్ కు వచ్చి చూడగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో గోడౌన్ వెనుక వైపు ఉన్న షట్టర్ ని పైకి లేపి వెనుక వైపు ఉన్న తలుపులను పగలగొట్టి షట్టర్ లోపల ఉన్న సేఫ్టీ లాకర్ బీరువాలో ఉన్న దాదాపు ఆరు లక్షల నగదును దొంగలించకపోయారని గమనించారు అనంతరం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులుహుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి చుట్టుపక్కల ఉన్న సుమారు 70 సీసీ కెమెరాలు పరిశీలించారు చుట్టుపక్కల ఉన్న వ్యక్తులను విచారించిన పిమ్మట నమ్మదగిన సమాచారం మేరకు మొయినాబాద్ లోని శ్రీ బాలాజీ కిరాణ జనరల్ స్టోర్ నిర్వాహకుడు సైతాన్ రామ్ శ్రీ పద్మావతి అసోసియేట్ గోడౌన్ నుంచి నిత్యం కిరాణా షాప్ కు కావాల్సిన సామాగ్రిని సైతాన్ రామ్ తెచ్చేవాడు గోడౌన్లో డబ్బులు నిల్వ ఉంచి వెళ్తుంటారని గమనించిన సైతాన్ రామ్ ఎలాగైనా ఆ డబ్బులు దొంగిలించాలని పథకం వేసి తన స్వస్థలమైన రాజస్థాన్ వ్యక్తులు మొయినాబాద్ లోని బైక్ మెకానిక్ పనిచేస్తున్న రామేశ్వర్ తో కలిసి పథకం వేశారు స్థానికంగా వీరిద్దరి ముఖం స్థానికులు గుర్తుపడతారని ఉద్దేశంతో అయాన్ కాలేజ్ పక్కన ఓ ఫామ్ హౌస్ లో వాచ్మెన్ గా పని చేస్తున్న రాజస్థాన్ వ్యక్తి భవాని సింగ్ కొంపల్లిలో ఉంటున్న మరో వ్యక్తి ఉల్లాస్ తో కలిసి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని ఈ నెల 15 వ తేదీ అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఉల్లాస్ భవాని సింగ్ ను ఇద్దరూ వారి మోకాళ్ళకు టోపీలు ధరించి శాలువాలు కప్పుకొని శ్రీ పద్మావతి అసోసియేట్ గోడౌన్ కు చేరుకొని గడ్డపార స్క్రూ డ్రైవర్ సహాయంతో గోడౌన్ షెటర్ను పైకి లేపి గోడౌన్ లోపల బీరువాలో ఉన్న నగదును దొంగిలించారు సైతాన్ రామ్ పరమేశ్వర్ లు మహేంద్ర బొలెరో నెంబర్ %టు10ఖణ%2834 వాహనంలో ఉన్నారు దొంగిలించిన నగదుతో మిగతా ఇద్దరు వ్యక్తులు రావడంతో కలిసి వెళ్లిపోయి నలుగురు సమానవాటాలుగా 6 లక్షల ను పంచుకున్నారు శనివారం ఉదయం 6 గంటల సమయంలో రామేశ్వర్ సైతాన్ రామ్ తో మరో ఇద్దరు కలిసి మరో దొంగతనానికి పాల్పడాలని మాట్లాడుచుండగా నమ్మదగిన సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి వాళ్లను విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు పట్టుబడ్డ నిందితులను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



- టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి
- మండల అధ్యక్షుడు యార మహేందర్ ముదిరాజ్
- మండల కేంద్రంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 18) : స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు మరువలేనివని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జీ చింతకింది చక్రపాణి, మండల అధ్యక్షుడు యార మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతకింది చక్రపాణి, యార మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ టిడిపి పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి ప్రజల వద్దకు పాలన తెచ్చిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. తాలూకా వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని చెప్పారు. ఎన్టీఆర్ చూపిన బాటలో నడవాలని సూచించారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు వంగల కృష్ణ, నాయకులు కొంగర వెంకట్ రెడ్డి, పగడాల ఆనంద్, పొలమోని మల్లేష్, మంగళారం శంకర్, శ్రీరామ్ హనుమంతు, పర్వతాలు, చిత్రం గాలయ్య, ఎండీ అజీమ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి


★ రేపు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలి ★ ఉపాధ్యాయ సంఘాల పిలుపు : బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 18) : మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములపై డిసెంబర్ 23న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. దాడి ఘటనకు నిరసనగా ఈ నెల 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రేపు ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల, మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయని యాదగిరి తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీఆర్

★ నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ఇంద్ర కంటి రవిందర్ గౌడ్



కందుకూరు, మేజర్న్యూస్( జనవరి 18): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన బడుగబలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ఇంద్రకంటి రవిందర్ గౌడ్ కొనియాడారు. ఎన్టీఆర్ 29 వర్ధంతిని సురస్కరించుకుని శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవతావాది సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపిన గొప్ప నాయకులని, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాలలో భాగస్వామ్యం కల్పించిన మహనీయులు అన్నారు.పేదల జీవితాలను మార్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పని చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెద్ద రామయ్య, బొమ్మరాజు మల్లేష్, గణపురం అంజయ్య, గడల రాములు, గడిగ మహేందర్ గౌడ్, గాదే సత్తయ్య, దాసు, గణేష్, రాయికంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

★ విహెచ్ పిఎస్ కోర్ కమిటీ చైర్మన్ ఎల్. గోపాలరావు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 18): వికలాంగుల భూమిని కబ్జా చేస్తే ఊరుకునేది లేదని విహెచ్పిఎస్ కోర్ కమిటీ చైర్మన్ ఎల్. గోపాల్ రావు,రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య లు హెచ్చరించారు. కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామానికి చెందిన వికలాంగులైన ఎల్ల పద్మావతి, హైమావతి, పరమేశ్వరి, రామేశ్వరిలు గత 20 సంవత్సరాల నుండి 9 ఎకరాల 16 గుంటల భూమిని అనుభవిస్తూ వ్యవసాయం చేసి జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎల్ల కృష్ణ,జి యాదయ్యలు దౌర్జన్యం చేసి భూమిని లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వికలాంగుల 2016 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. వికలాంగుల కుటుంబానికి అండగా ఉంటామని, వారికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందే రాములు, ముత్యాలు,యాచారం జంగయ్య, జిల్లా నాయకులు సలీం, పగడాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 18): రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన శనివారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ కే. సీతారాం తెలిపిన వివరాలు ప్రకారం కసిరెడ్డి విశాంత్ రెడ్డి సొంత గ్రామం చంద్రాయన్ పల్లి నుంచి ఆల్టో కారులో హైదరాబాద్ కు వస్తుండగా మార్గమధ్యలో ఉదయం 9 గంటల సమయంలో శ్రీశైలం జాతీయ రహదారి గూడూరు గేటు వద్ద హైదరాబాదు నుండి కల్వకుర్తి వైపు వెళ్తున్న ఐ20 కారు డ్రైవర్ అజాగ్రత్తగా,అతి వేగంతో ఆల్టో కార్ ను ఢీకొని, అనంతరం ఇన్నోవా క్రిస్టా కారును టక్కరు ఇచ్చాడు.దీంతో ఆల్టో కారులో ప్రయాణిస్తున్న విశాంత్ రెడ్డికి కుడి కాలు,కుడి భుజం ఎముకలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే క్షతగాత్రుని మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో నగరంలోని పద్మ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పట్టుబడ్డ అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా వాహనాలు

● జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



పట్టుబడ్డ అక్రమ మట్టి టిప్పర్లు

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః

జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా 8 మందిని అదుపులోకి తీసుకోని మూడు ఇసుక ట్రాక్టర్లు, ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు టిప్పర్ లు, ఒక జేసీబీ, ఒక కార్ 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని మూడు ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్



అక్రమ ఇసుక ట్రాక్టర్లు

యాలల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాక్టర్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగిందన్నారు. జిల్లాలో పిడిఎస్ బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మోరం అక్రమ రావణాలు చేసిన, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యకలాపాలకు పాల్పడిన, ప్రోత్సహించిన ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని,జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. ఈ దాడులు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు టీం దాడులలో అక్రమార్కులు పట్టుబడడం జరిగిందని తెలిపారు.

# మేడ్చల్ జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

● జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 18)ః మేడ్చల్ జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించనున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక పేర్కొన్నారు. శనివారం ఆమె ఓ ప్రకటనలో వివరిస్తూ, జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 20వ తేదీ సోమవారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు. క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్, హైదరాబాద్ సంస్థలో ట్రైనీ కేంద్ర మేనేజర్ (ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్) (పురుషులు/మహిళలు) పోస్టుల కోసం ఖిఖిఅ, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, జీతం రూ. లు 15,000 (టేక్ హోమ్)గా ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ద్విచక్ర వాహనం (డ్రైవింగ్ లైసెన్స్ లేదా లెర్నింగ్ లైసెన్స్) తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిరుద్యోగులు www.nic.gov.in వెబ్‌సైట్‌లో ముందుగా నమోదు చేసుకుని, ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందని రాధిక వివరించారు. జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం మా ముఖ్య లక్ష్యం. ప్రతిభావంతులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం, అని ఆమె తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9866465024 లేదా 7386809422 నంబర్లను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# మహిళా కాంగ్రెస్‌లో సభ్యత్వం ఆధారంగానే పదవులు

● మొగిలి సునీతారావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 18)ః మహిళా కాంగ్రెస్‌లో సభ్యత్వం ఆధారంగానే పదవులు కట్టబెడుతున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు కష్టపడి పని చేస్తేనే కాంగ్రెస్ బలపడుతుందని, వారికి పిసిసి మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు కేటాయించాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 30 మంది మహిళా నేతల జాబితాను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సమర్పించినట్లు ఆమె తెలిపారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని విశ్వసిస్తున్నాము అని సునీతారావు తెలిపారు. శనివారం జిల్లాలోని షాపూర్ నగర్‌లోని శుభం హోటల్‌లో మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.

ప్రధాన నియామకాలు:

జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు: జాజాల రమ్య, మెరుగు సునీత
జిల్లా ఉపాధ్యక్షురాలు: జ్యోతి
జిల్లా సంయుక్త కార్యదర్శి: శోభారాణి
దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలు: జూపల్లి శోభారాణి
దుండిగల్ మున్సిపల్ అధ్యక్షురాలు: ఖనీస్ ఫాతిమా
కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు: మాధవి
ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు: రామగల్ల రమాదేవి
బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు: సంధ్యరాణి
121 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: తూర్పటి కృష్ణవేణి
114 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: పొన్నం రజిత
115 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: మారుతి
116 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: జోజమ్మ
117 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: భారతమ్మ
118 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: జ్యోతి
119 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: విజయ లక్ష్మికుత్బుల్లాపూర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు: సొంటిరెడ్డి చైతన్య రెడ్డి
బి బ్లాక్ మహిళా ఉపాధ్యక్షురాలు: యాస్మీన్ బేగం
129 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: అమ్మాజిలుఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని సునీతారావు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కును అందజేస్తున్న దృశ్యం.

పూడూర్ మేజర్ న్యూస్ ( జనవరి 18)ః పేదలకు సీఎం సహాయనిధి ఒక వరమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవనోనిగూడ గ్రామంలో గోవు నర్సింలు కు స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పేదలందరూ సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దశరథ్, చిన్ననారాయణ, రామచందర్, పెద్ద నారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

● సంవత్సరాలు గడుస్తున్న సమస్య
పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఇళ్ల మధ్యలో పారుతున్న మురుగునీరు



రోడ్డుపై పారుతున్న మురుగునీరు.

దో ఎ్ ం, మేజర్ న్యూస్ (జనవరి 18)ః దోమ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని నిబంధనలు ఉన్న అందుకు భిన్నమైన పరిస్థితులు క్షేత్రస్థాయి లో కనిపిస్తున్నాయి. దోమ మండల పరిధిలోని ఊటుపల్లి గ్రామంలో ఇళ్లలోనుండి వచ్చే మురుగునీరు రోడ్డుపై పారడంతో ఇబ్బందులు తప్పడం లేవంటూ పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టినా, మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలో నుంచి వచ్చే మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేవని, ఇట్టి విషయాన్ని పలుమార్లు అధికారులకు సూచించినా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**దోమల బెడద ఎక్కువుంది ః భీమయ్య**



మురుగునీరు నిత్యం ప్రవహిస్తుండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదు. దోమల కారణంగా రోగాల బారిన పడుతున్నాం. సమస్య పరిష్కరిస్తే బాగుంటుంది.

**రోడ్డుపై నడవలేక పోతున్నాం ః మల్లయ్య**



సీసీ రోడ్డుపై నిత్యం మురుగునీరు ప్రవహిస్తుండడంతో నడవడానికి ఇబ్బందిగా ఉంది. గతంలో పలువురు ఈ రోడ్డుపై మురుగు కారణంగా జారిపడ్డారు. మిషన్ భగీరథ కోసం తవ్వి సిమెంట్ వేయకుండానే వదిలేశారు. మరమ్మత్తులు చేపడితే బాగుంటుంది.

# మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత




నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 18)ః మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత నియమితులయ్యారు. దమ్మాయిగూడకు చెందిన సునీత గతంలో రెండు సార్లు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి విశేష సేవలందించారు. శనివారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి చేతుల మీదుగా సునీతకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు సునీత మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం రైతులతో చర్చలు

● జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



పాలెపల్లి రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం పోలేపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు నిర్వహించారు. ఫారమ్-సి నోటిఫికేషన్ 29 నవంబర్, 2024న 60 రోజుల పాటు అంటే 27-01-2025 వరకు సమ్మతి అవార్డు కోసం జారీ చేయబడిందన్నారు.

పేర్కొన్న వ్యవధిలో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకు శంగా చర్చించారు. మొత్తం 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో మొత్తం 73.39 ఎకరాల భూమి ఉందని దీనిపై రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు.

సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి 20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ట్రైనీ ఉమా హారతి, టిజిఐసి జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమ సుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి , ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, దుద్యాల తహసిల్దార్ కిషన్ పాల్గొన్నారు.

# అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి



పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్న ముంగి జైపాల్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 18) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధిని గాడిన పెట్టిందని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముంగి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ..

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి ముందు చూపుతో అభివృద్ధి చేపడుతున్నారని వివరించారు. అందులో భాగంగానే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని వివరించారు. మునుముందు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్, నార్సింగి మున్సిపల్ చైర్మెన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ విజయ్‌బాబు, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, దుర్గేష్, పత్తి ప్రవీణ్, ప్రవళిక కిరణ్, వెంకటేష్ యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ వేణుగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 18)ః మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేటలోని కాన్ఫరెన్సు హాలు నందు ఎక్సైజ్, విద్యాశాఖ, జిల్లా సంక్షేమ సంక్షేమ, వ్యవసాయ, పోలీస్ వివిధ శాఖల అధికారులతో మాదకద్రవ్య నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.... మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో, వసతి గృహాల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాలలో పర్యటించే క్రమంలో మహిళా స్వయం సంఘాలు, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే నష్టాలపై అవగాహన చేపట్టాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా వ్యవసాయ పొలాల్లో గంజాయి పండించడంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. నిర్వహించారు. జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతూ వెళ్లాలని ఆయన తెలిపారు . ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాలలో గంజాయి విక్రయదారులు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని అడ్డుకు కునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహిస్తూ అడ్డుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అదనపు ఎస్పీ హనుమంత రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, డిఇఓ రేణుకా దేవి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డి సి హెచ్ ఓ ప్రదీప్, డివైఎస్ఓ హనుమంతరావు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి శంకర్ నాయక్,అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీయల్ కారిడార్‌కు భూములు ఇచ్చేందుకు రైతుల అంగీకారం

**పోలెపల్లి అసైన్డ్ భూముల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం**



కొడంగల్, జనవరి 18 (మేజర్ న్యూస్): ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం పోలెపల్లి రైతులతో శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్ సమావేశం నిర్వహించారు. భూ సేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో రైతులతో చర్చించారు. సమావేశానికి 34 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల మండలంలోని పోలెపల్లి గ్రామంలో మొత్తం 73 ఎకరాల 39 గుంటల భూమి ఉందని, రైతులతో చర్చించి అంగీకారం పొందినట్లు కలెక్టర్ తెలిపారు. అంగీకారం తెలిపిన రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు, 150 గజాల ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికో ఉద్యోగం కల్పించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, టీజీఐసీ జోనల్ మేనేజర్ శైలజ, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ అజీమసుల్తానా, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామ్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, దుద్యాల మండల తహసీల్దార్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.




# రామేశ్వరంలో లడ్డు ప్రసాదాల వేలం పాట


ఆలయ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం.

ఫరూఖ్‌నగర్, మేజర్‌నన్యూస్ (జనవరి 18): మండల పరిధిలోని రామేశ్వరంలో గల ఉత్తర రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారులు భ హిరంగ వేలం నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే వేలంలో భాగంగా కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి, లడ్డు, పులిహోర, తలనీలాలు తీయుటకు ఎండోన్మెంట్ ఇన్ స్పెక్టర్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో వేలం పాట కొనసాగింది. ఈ వేలం పాటలో దేవాలయ ఆవరణలో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు రు. 36 లక్షల పదివేలకు హన్మంతు, లడ్డు పులిహోర ప్రసాదాలు అమ్మేందుకు రు.25లక్షలకు రాజేంద్రప్రసాద్, తలనీలాలు సేకరించుటకు రు.2 లక్ష ల తొమ్మిదివేల తొంబై తొమ్మిది అచ్చంపేటకు చెందిన ఏడుకొండలు టెండర్లు దక్కించుకున్నారు. వేటం పాటలో టెండర్లు దక్కించుకున్న వారు 2025 ఫిబ్రవరి 1 నుండి 2026 జనవరి 31 వరకు ఆలయ ఆవరణలో అమ్మకాలు జరుపుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు రవీందర్ రావు, ఈవో శివకుమార్, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్, మోహన్ రెడ్డి, ఆశన్న గౌడ్, రాయికల్ శ్రీనివాస్, మల్లేష్, హన్మంతు, కృష్ణయ్య, కిరణ్ కుమార్, రాజు, సిబ్బంది మాధవులు, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

● మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఏల్ఆర్


లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న కెఎల్ఆర్

మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 18): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం పొందే సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అన్నారు మహేశ్వరం మండల అమీర్ పేట్ గ్రామానికి చెందిన మంగలి యాదయ్య, కమ్మరి బుచ్చి బాబు కు గతంలో అనారోగ్యం కారణాలతో వైద్య ఖర్చుల నిమ్మితం కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కేఏల్ఆర్ ని సంప్రదించగా కేఏల్ఆర్ రంగారెడ్డి ఇంచార్జ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన లబ్ధిదారులకు శనివారం కేఏల్ఆర్ అందించారు. మహేశ్వరం మండలంలో 27 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, కేఏల్ఆర్ లకు మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ జడ్పిటిసి బొక్క జాంగారెడ్డి, మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి,కాంగ్రెస్ నాయకులు చాకలి యాదయ్య, ఆవుల యాదయ్య, గాజుల ఆనంద్, గల్ల శ్రీకాంత్,చంద్ర మోహన్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల వెరిఫికేషన్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్


● ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 18)ః రేషన్ కార్డుల జాబితాలను వెరిఫికేషన్ పేరుతో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం ద్వారా 90% అర్హులైన పేద ప్రజలను నష్టపరిచే విధంగా రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని బిజెపి మేడ్చల్ ఇంచార్జి ఆరోపించారు. రేషన్ కార్డులు లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను అందించకుండా చేస్తున్న తీరును నిప్పులు చెరుగుతూ... ఈ అన్యాయంపై బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

# మహనీయుడు ఎన్టీఆర్

● పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి. చంద్రయ్య
● ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



పరిగిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న మాజీ జడ్పీటిసి చంద్రయ్య.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 18): మహనీయుడు, యుగ పురుషుడు ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) అని పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి. చంద్రయ్య అన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పరిగిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు వాళ్లను గతంలో మద్రాసీలు అనేవారని.. వాళ్లందరికీ తెలుగు వారమని గర్వంగా చెప్పుకునేలా ఎన్టీఆర్ చేశారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదని ఎన్టీఆర్ ప్రభంజనమని అన్నారు. సినీ రంగంలో అన్ని రకాల సినిమాలు తీసి.. ఆయన మార్క్ చూపించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. రూ. 2లకే కిలో బియ్యం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్సిరెడ్డి, చిన్నయ్య, బాల్ రాజ్, రాములు, నాగప్ప, వెంకటయ్య, రాంచందర్, అనంత రెడ్డి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలి

● సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 18): సంగారెడ్డి పట్టణంలో జనవరి 25–28 జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చెయ్యాలని నేడు దోమ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ... పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టుమిడుతున్న అక్కడ, అ ప్రజల పక్షాన నికరంగా పోరాడి, ప్రజకోసం పాటుపడే సిపిఎం రాష్ట్ర నాలుగ వ మహాసభ సందర్బంగా మొదటి రోజు జనవరి 25 నిర్వహించే బహిరంగా సభను ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎహ్,సత్యయ్య,రఘురామ్, చెన్నారెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్, బాలయ్య,కిష్టప్ప, బుగయ్య, మొగులప్ప, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడిగా బస్వరాజ్ గౌడ్ నియామకం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 18) : బీజేపీ పార్టీ ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడిగా బస్వరాజ్ గౌడ్‌ను నియమించినట్లు ఆ పార్టీ ఎన్నికల అధికారి డాక్టర్ మురళీధర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామానికి చెందిన బస్వరాజ్ గౌడ్ బీజేపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పార్టీ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బస్వరాజ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడిగా నియమించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌కు, జిల్లా అధ్యక్షుడు పి.విక్రమ్ రెడ్డికి, ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్‌కు కోర్ కమిటీ సభ్యులకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. మండలంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా ఐక్యతతో కృషి చేస్తానని తెలిపారు. మేడ్చల్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ ఆదేశాల మేరకు ముందుకు సాగుతానని అన్నారు.

# వికారాబాద్‌లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

● టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 18): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ దివంగత ముఖ్యమంత్రి సీనియర్ ఎన్టీఆర్ చేసిన సేవలు మరవలేనివని టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ అన్నారు. శనివారంచేవెళ్ల పార్లమెంటు పరిధిలోని వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల విగ్రహానికి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ దృఢమైనా సంకల్పం ఉన్న వ్యక్తి అని,కుడు, గూడు, నీడ అనే సంకల్పం తో ప్రారంభంచి మొట్టమొదట వృద్ధాప్య పెన్షన్ 38 రూపాయలతో ప్రవేశపెట్టిన విషయం గుర్తు చేశారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో రాయల కాలంలో ఉన్న నిత్యాన్నదాన పథకాన్ని మే 1985 సంవత్సరమున పునరుద్ధరించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆశ్రమ గురుకుల పాఠశాలలు నెలకొల్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గూడెపు రాఘవులు, బంటారం మండల అధ్యక్షుడు కొల్లి నరసింహ, నరసింహ రెడ్డి, కత్తితో రావు, శ్రీహరి యాదవ్, గౌతమ్, ధర్మయ్య, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని అంగన్ వాడి సిబ్బంది

● కొరవడిన అధికారుల పర్యవేక్షణ




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 18): సమయపాలన పాటిస్తూ, నిబంధనలు మేరకు విధులు నిర్వహించాలని ఉన్నా, క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. దోమ మండల పరిధిలోని దాదాపూర్ అంగన్వాడి–1 సెంటర్ లో అంగన్వాడి సిబ్బంది ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు. ఎటువంటి నియమ నిబంధనలు పాటించకుండా తమకు ఇష్టం వచ్చిన రీతిలో విధులు నిర్వహిస్తూన్నారు. జనవరి నెలలో అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న ఆయా ఆరోగ్య కారణాలచేత సెలవు తీసుకోగా కేంద్రంలో అందుబాటులో ఉండాల్సిన అంగన్వాడీ టీచర్ విధులకు గైర్హాజరు అవుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. గత వారం రోజుల నుండి అంగన్వాడీ టీచర్ విధులకు హాజరు కాకపోవడం అట్టి విషయంలో పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇబ్బందులు తప్పడం లేదంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో కూడా అంగన్వాడీ టీచర్ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు అయినట్టు గ్రామస్తులు మండిపడుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం: సిడిపిఓ**

గతంలో కూడా విధుల నిర్లక్ష్యం పట్ల ఆమెకు మెమో జారీ చేయడం జరిగింది. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన టీచర్ పట్ల చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందించడం జరుగుతుంది.

# ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

● కబడ్డీ విజేత కొడంగల్ ఎస్టీ హస్టల్ బాలుర జట్టు



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచిన ఎస్టీ హస్టల్ బాలుర జట్టు




కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులతో యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

కొడంగల్, జనవరి 18 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ జాతీయ కో–ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ పోటీలు ముగిశాయి. పోటీల్లో మొత్తం 23 జట్లు పాల్గొనగా శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్ పోటీల్లో కొడంగల్ ఎస్టీ హస్టల్ బాలుర జట్టు వర్సెస్ హుసేన్‌పూర్ జట్లు తలపడ్డాయి. అందులో ఎస్టీ హస్టల్ బాలుర జట్టు టైటిల్ విజేతగా నిలవగా రన్నర్‌గా హుసేన్‌పూర్ జట్టు, తృతీయ స్థానంలో అప్పాయిపల్లి, నాలగవ స్థానంలో ముధేల్ జట్లు నిలిచాయి. పోటీల్లో గెలుపొందిన విజేతకు రూ.30వేలు, రన్నర్‌కు రూ.20వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేలు, నాలగవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు నగదుతో పాటు ట్రోఫీలు అందించారు.

## సిద్ధాంత బలం కలిగిన కార్యకర్తలకు గుర్తింపు

బిజెపి మేడ్చల్ ఇంచార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 18): మేడ్చల్ మున్సిపాలిటీ మరియు ఘట్కేసర్ మున్సిపాలిటీకి కొత్త అధ్యక్షులుగా జెల్లి శైలజ హరినాథ్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి లను నియమించిన సందర్భంగా, ఏనుగు సుదర్శన్ రెడ్డి బలహీన వర్గాలకు ప్రాధాన్యతను ప్రతిబింబిస్తూ శైలజ హరినాథ్ నేతృత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు బిజెపిలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన మహోత్సవం



అన్నప్రసాద వితరణ చేసిన దాతను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 18): మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని శ్రీ విష్ణు శివాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుల కమలమ్మ, హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్న ప్రసాదం స్వీకరించి ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# ఘనంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు







కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 18):కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జన్మదిన కేక్ కట్‌చేసి పంపిణీగావించారు.అంతకుముందు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కసిరెడ్డి అభిమానులు పూలమాలలు, శాలువాలతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, సేవాలాల్ సేనా రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కసిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు తొలగించారని ఎమ్మెల్యే వీర్లపల్లితో వాపోయిన మహిళ



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 18): నందిగామ మండలం మొదల్లగూడ గ్రామానికి చెందిన సక్కుబాయి అనే మహిళ తన ఓటుహక్కును అధికారులు తొలగించారని, తగిన చర్యలు చేపట్టి తన ఓటుహక్కును పునరుద్ధరించాలని కోరుతూ శనివారం గ్రామానికి విచ్చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విన్నపించింది. ఈ మేరకు రేషన్ కార్డుల సర్వే నిమిత్తం అప్పారెడ్డిగూడ, వీర్లపల్లి, మొదల్లగూడ, మామిడిపల్లి గ్రామాలకు చెందిన రేషన్ కార్డు లేని నిరుపేదల ఇండ్లకు వెళ్లి స్వయంగా మాట్లాడిన వీర్లపల్లితో సదరు మహిళ ఓటుహక్కు తొలగించారని విన్నపించింది. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు లిస్టులో నుండి నా పేరు తొలగిస్తారా అని సక్కుబాయి ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నది. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే నందిగామ తహసిల్దార్‌కు ఫోన్‌చేసి మొదల్లగూ డలో సక్కుబాయి అనే బాధితురాలి ఓటు ఎందుకు తొలగించారని, తక్షణమే విచారణ జరిపి ఆమెకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమెకు ఓటు హక్కు కల్పించాలని సూచించారు.

## అమెరికా వైద్య విద్యాలయాల్లో తెలంగాణ వైద్య విద్యార్థులు చదువుకోవడం ఎంతో గర్వనీయం : జెన్నిఫర్ లార్సెన్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమెరికాలోని వైద్య విద్యాలయాల్లో వేలాది మంది తెలంగాణ ప్రాంతానికి చెందిన వైద్య విద్యార్థులు వెళ్ళి చదువుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందని అమెరికన్ కాన్సులేట్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్ అన్నారు. శనివారం ఎం.ఐ.జి. ఆసుపత్రిలో తొలిసారిగా అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఏఏపిఐ) పహెచ్ (అమెరికన్ హార్ట్ అసోసియేషన్).ఎం.ఏ.ఏ.,ఐ.జి.ల ఆధ్వర్యంలో ఇండో యుఎస్ సైంటిఫిక్ కన్వెన్షన్ జరిగింది. ఈ క నెవేన్షన్‌కు ముఖ్య అతిథిగా కాన్సులేట్ కౌన్సిల్ జనరల్ జెన్ఫిఫర్ లార్సెన్ హాజరు అయి ప్రసంగించారు. ఇండో–అమెరికన్ శాస్రత సాంకేతిక భాగస్వామ్యం,ప్రజల ఆరోగ్యం,వాతావరణ మార్పులు,స్థిరమైన అభివృద్ధివంటి గ్లోబల్ సమస్యలను పరిష్కరించడానికి ఈ సమావేశం ఎంతో కీలకమైనదన్నారు. ఈ సమావేశం రెండు దేశాల్లో ఆర్థిక వృద్ధి,శాస్త్ర,సాంకేతిక పురోగతిని ప్రొత్సహించడంలో ఎంతో సహకరిస్తుందన్నారు. ప్రారంభంలో ఐ.ఎం.ఏ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ద్వారకానాథ్‌రెడ్డి,అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రతినిధి డా. వేమూరి మూర్తి,అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ అధ్యక్షులు డా. సతీష్ కత్తుల,ఐ.ఎం.ఏ. రాష్ట్ర కార్యదర్శి డా. ఆశోక్,ఏ.ఐ.జి. హాస్పిటల్ డైరెక్టర్ డా. జి.వి.రావు,కార్డియాలజీ డైరెక్టర్ డా. నరసింహన్‌లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి 10నుంచి 20 నిమిషాల ప్రయాణ దూరంలో దేశ వ్యాప్తంగా సి.పి.ఆర్. సెంటర్లు రావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దేశంలో గుండెపోటునుంచి ప్రజలను రక్షించేందుకు ఈ సెంటర్లు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సైంటిఫిక్ సెషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఏ.ఐ.జి. ఆసుపత్రి చైర్మన్ డా. డి. నాగేశ్వర్‌రెడ్డి సదస్సులో పాల్గొనడానికి విచ్చేసిన వివిధ రంగాల ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె.ఎల్.ఆర్. చేతులమీదుగా తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం క్యాలండర్ ఆవిష్కరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌ఛార్జీ కె.ఎల్.ఆర్. కార్యాలయంలో ప్రత్యేకంగా కె.ఆర్.ఎల్. చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల,గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి. శ్రీనివాస్ నాయీతోపాటు జిల్లాల నాయకులు తిరుపతయ్య నాయీ,మహేశ్వరం నియోజకవర్గంలోని పలువురు నాయీ బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలండర్ నాయీ బ్రాహ్మణుల ఐకమత్యాన్ని మరింత పెంచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. తమ క్యాలండర్ ను ఎంతో ప్రేమతో తగిన సమయం ఇచ్చిన క్యాలండర్‌ను ఆవిష్కరించినందుకు ప్రత్యేకంగా కె.ఎల్.ఆర్. అన్నగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## 20న చార్ కమాన్ స్వర్ణకారుల యూనియన్ ఎన్నికలు

### - ముఖ్య ఎన్నికల అధికారి దుబ్బాక కిషన్ రావు






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : చార్ కమాన్ స్వర్ణకార్ యూనియన్‌కు ఎన్నికలు జనవరి 20.1.2025 సోమవారము ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించబడతాయి అని ముఖ్య ఎన్నికల అధికారి దుబ్బాక కిషన్ రావు తెలియజేశారు. కౌంటింగ్ అదేరోజు సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభించి ఫలితాలు వెంటనే ప్రకటించబడుతుందని వివరించారు. స్వర్ణకర్ సోదరులు, సోదరీమణులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని సంఘం అభివృద్ధి కోసం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ను ఎంపిక చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి దుబ్బాక కిషన్‌రావు కోరారు. ఈ ఎన్నికలలో సుమారు పన్నెండు వందల మంది ఓటర్లు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కోర్ట్ నిర్ణయం ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయని పోలీసువారి సహకారాలు కూడా ఉంటుందని తెలిపారు.

## నకిలీ కరెన్సీ పేరుతో మోసం చేస్తున్న విదేశీయుడి అరెస్ట్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నకిలీ కరెన్సీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కామెరూన్ దేశస్తుడిని హయత్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామెరూన్ దేశానికి చెందిన జాక్వెస్ దేవలోయిస్ కిట్ (42) అనే వ్యక్తి హయత్‌నగర్‌లోని చైత్ర ఓయో లాడ్జిలో ఓ వ్యక్తిని మోసం చేస్తుండగా, పక్కా సమాచారంతో శుక్రవారం సాయంత్రం హయత్‌నగర్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇతడు జూలై 2017లో రెండు నెలల పాటు టూరిస్ట్ వీసాపై భారతదేశానికి వచ్చాడు. రెండు నెలల తర్వాత కూడా అతడి దేశానికి తిరిగి వెళ్లకుండా అతని స్నేహితుడి పాస్‌పోర్ట్‌పై కర్నాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఉన్నాడు. ఆ తర్వాత లైవ్ హుడ్ కోసం నకిలీ కరెన్సీ వ్యాపారం చేస్తూ డబ్బు సంపాదిస్తున్నాడు. 2020లో బెంగళూరులో కర్ణాటక పోలీసులు పట్టుకుని బెంగళూరులోని హున్నూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఆ తర్వాత బెయిల్‌పై వచ్చిన అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. హయత్ నగర్‌లో ఓ వ్యక్తిని మోసం చేసేందుకు చూడగా పట్టుకుని కేసు నమోదు చేసుకొని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం నాయకులనుకల్సి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపిన స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగను పురస్కరించుకుని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం.భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రెటరి ఫెరోజ్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం నాంపల్లిలోని టి.ఎన్.జి.ఓ. సెంట్రల్ కార్యాలయంలో ప్రత్యేకంగా టి.ఎన్.జి.ఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్),నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్‌కుమార్‌లను కల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు ప్రియదేవ్ ఠాకూర్,ముజాహిద్‌అలీ, సుదర్శన్,శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి,రమేష్,యోగి,మీర్జా,సతీష్,జాంబయ్య,లక్షిపతి, అనిల్, పరమేష్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.